దేవుడే వుంటే?

శ్రీ తూమాటి గాంధి

ప్రయాణమా! పచ్చిబద్దలా! ఉదయాన 5½ గంట కు గుంటూరులో రైలెక్కితే సాయింత్రం 12½ గంటలకు దిగాను నెల్లూర్లో. గుంటూరునెల్లూరు యీ మధ్య రైలుచదలిన ధూమమంతా నా ముఖాన్నే తాండవమాడుతోంది. రెండు తెల్లటి చేతిగుడ్డలు మసిగుడ్డలయ్యాయి ఆ ధూమాన్ని వదలించడానికి ఫరే బ్రతుకు జీవుడా అని దిగాను నెల్లూరు స్టేషన్‌లో సూట్ కేసు ఒకచేతితోపట్టుకొని. స్టేషన్‌లా జట్కావాండ్ల కేకలు మ్రోగిపోతున్నవి "ట్రంకురోడ్డు సామీ" "సంతపేట సామీ" అని. సరే నేను ఒక జట్‌లో కూలబడ్డాను బస్‌స్టాండుకు పోదామని. కడుపు కాలిపోతూంది ఆకలితోటి వంగోల్లో. తెనాల్లో దిట్టంగా టిఫిన్ వేసినప్పటికి పైగా నాకు కారు మిస్ అవుతుందేమో నని యింకొక హడావుడి. బండివాణ్ణి తొందరజేశాను హుషారుగా పోనీమని. బండిసాహెబు గుట్టాన్ని బాత్తూ "చూడండి సామీ హిందువుల్, సాహిబుల్ తగూల్ పెట్టొద్దని. హిందువుల్ మాకీబండ్లు హైక్కడం లేదు. కూట్కి చచ్చిపోతుండాము ఏదో మీబోటి మారాజులు హైక్కుతురోడారు" అని ఏదేదో లెక్చరు కొడ్తున్నాడు.

నేను విన్నట్టుగానే నటించాను. నా మనస్సక్కడుంచేగా వినడానికి. కారుపోతుందేమోనని రాత్రి నెల్లూర్లో వుండాల్సివస్తుందేమోనని భయం. పైగా ఆకలి జాస్తిగావుంది. సరే బస్సున్టాండుదగ్గర దిగాను బండివాడిచేతిలో రెండు అణాలుపెట్టి. అక్కడ విచారిస్తే యిక నా బస్సుకు (అంటే నా సొంతంగాదు నేను వెళ్ళబొయ్యేది) 15 నిమిషాలు టైముందన్నారు. వూళ్ళోకిపొయ్యి భోంచేసి వద్దామా అని అనుకొన్నాను. కాని 15 నిమిషాల్లో తిరిగి రాగలనా అని సందేహించాను. ఇంటికిపోయి భోంచేద్దామని నిశ్చయించుకొని వచ్చేపొయ్యే బస్సులను నిరీక్షిస్తూ అచ్చటనే కూలబడ్డాను.

ఇంతలోపల ఒక చిన్నకారు ఆ రోడ్డుమీద పోతూవుంది. వెంబడి ఒక పూలమనిషి ఫరుగెత్తుతూవుంది. నాకేం బోధపడలేదు. కారులోనివాండ్లు పూలుకొని డబ్బు ఎగగొట్టారేమో అందుకని పరుగెత్తుతుంది అని తలచాను. కాని కారు చప్పున ఆగింది.

"ఎట్లాయిస్తావ్ పూలు" అని అడిగింది వెనకసీటులో వున్న స్త్రీ.

"కానికి ఎనిమిదమ్మా" అని దీనంగా జవాబిచ్చింది పూలమనిషి.

"పన్నిండిస్తావూ"

"గిట్టవుతల్లీ! బీదవాన్ని"

"గిట్టవూ? డ్రైవర్ పోనీ ఎందుకు పెట్రోల్ ఖర్చు"

"తీసుకోరాదటే పాపం" అన్నాడు ఆ కారులో వున్న మగవ్యక్తి.

"నీ కెందుకు నీవు పెట్టుకుంటావా జేస్తావా గిట్ట దట డ్రైవర్ పోనీయ్" అంది గంభీరంగా.

కారు "భర్"మని కదిలింది. పూలమనిషీ పాపం మళ్లా పరుగెత్తింది ఆ కారువెంబడి "అమ్మా అమ్మా" అంటూ ఆ ఎండలో ఆ తారురోడ్డుమీద చెప్పులు లేకుండా. మళ్ళీ కారు ఆగింది. "గిట్టుతుందా" అని అంది ఆ మహాతల్లి చిరునవ్వు నవ్వుతూ. "సరేతల్లీ తీసుకోండి" అంది పాపం పూలమనిషి.

"ఎంతటివికావాలి తల్లీ"

"అర్ధణావి చాలు"

"ఇంతేనా"

"చాల్లే"

పాపం తీసి యిచ్చింది అర్ధణాపూలు. అర్ధణా పుచ్చుకొంది. నావైపు తిరిగి వస్తుంది పాపం పూలు కొంటాననే ఆశతోటి.

ఇన్ని నెలలని చెప్పలేనుగాని పాపం పూర్ణ గర్భవతి. ముఖాన పెద్ద కుంకుమబొట్టుంది. తలకు చమురు

లేక వెంఢ్రుకలు యెట్టిబారిపోయినవి. హృదయం అమాంతం కరిగిపోయింది. తోటిస్త్రీని, అందులో పూర్ణ గర్భవతిని అంతగా కష్టపెట్టి ఆకారులో వెళ్ళిన మహా తల్లిని చాలా నిందించాను నా లో నేను. నాదగ్గరకు వచ్చి "పూలు తీసుకురటావా నాయనా" అని దీనం గా అడిగింది. నా హృదయావేదానికి అంతులేదు.

"అమ్మా మీదేవూరు" అన్నాను వచ్చే దుఃఖా న్ని ఆపుకొంటూ.

"ఈవూరే నాయనా" అంది దీనంగా.

"నీభర్త యేంజేస్తాడు" అన్నాను.

"ఏంచెయ్యలేడు నాయనా కుంటివాడు. నేను సంపాయించి పెట్టాలి. రోజుకు బేడఅయితే చాలు మాకు" అంది నేను బొటబొట కండ్లనీరు కార్చాను. చేతిగుడ్డ ముఖానికి అడ్డుపెట్టుకొన్నాను.

"ఎందుకు నాయనా అట్లా కండ్లనీరు పెట్టుకుం టావు. దేవుడిలా చేశాడు నన్ను" అని కన్నీరు పెట్టు కుంది పాపం ఆపూలమనిషి. "దేవుడు, దేవుడట! దేవుడేవుంటే నిన్ను యీవిధంగా ఆకాశులో వెళ్ళిన తల్లిని ఆవిధంగా చూస్తాడా" ఇంక మాట్లాడలేక పోయింది. నాజేబులోనుంచి ₹ రూపాయలు నోటు తీసి యిచ్చాను.

"ఎందుకు నాయనా" అంది.

"ఈ పదిరోజులు నీవు....." నేను మాట్లాడ లేకపోయాను మారుమాటాడకుండ దీసికొంది. హృదయ పూర్వకంగా ఒక పూలమాలను నాచేతిలో పెట్టింది కన్నీరుకారుస్తూ నేను ఆమాలనుతీసికొన్నాను. వద్దంటే ఆమె నొచ్చుకుంటుందేమోనని. ఇంతలోపల నాకారు వచ్చింది. కారులో ఎక్కి వెళ్లాను.

ఆరోగ్యసుధ

సమస్త సెగసవాయి వ్యాధులకు

20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది.

సెగవ్యాధులు జీర్ణించుట, సవాయివ్యాధులు జీర్ణించుట, చర్మదోషములు, మూత్ర నాళము నందలిమంట, మూత్రము సన్నముగ వచ్చుట, కీళ్లనొప్పులు, ఉదుకు వ్యాధులు, ఋక్లనష్టము మొదలగువానికి దివ్యామృతము. సుమారు 1 నెలకు 1 తులం రు 4.

స్త్రీసుధ

(స్త్రీల సమస్త వ్యాధులకు) 20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది.

మైల సరిగకాకుండుట, బుతుశూల, తెలుపుబట్ట, మైల అధికముగా అగుట మొదలగువానికి

1 నెలకు 1 తులం రు 3.

N. B:— ఇంకను 250 రకముల ఔషధములును, మరికొన్ని అనుభూతమందులును, మాచే రచింపబడిన ప్రసిద్ధములగు ఆయుర్వేద గ్రంథములును మావద్ద దొరకును.

డాక్టర్. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, బెజవాడ

మా అనుభూతిమందులకును మా గ్రంథములకును ప్రసిద్ధమగు ప్రతిపాపులోను అడుగవలయును.